## రేపు 'మైలురాయి' నాటక ప్రదర్శన

తెలుగుయూనివర్సిటీ : ప్రముఖ నాటక రంగ సంస్థ రసరంజని ఆధ్వర్యంలో జూన్ 26న సాయంత్రం 6 గంటలకు నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో గల ఎన్టీఆర్ ఆడిటోరియంలో 27వ 'మైలురాయి' నాటకం ప్రదర్శన ఉంటుందని కార్యదర్శి నటరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ సమర్పణలో ప్రముఖ నాటక రచయిత పీటీ మాధవ్ రచించిన 27వ 'మైలురాయి' నాటకానికి రౌతు వాసుదేవరావు దర్శకత్వం వహించనున్నట్లు వెల్లడించారు . 1993 సంవత్సరంలో జరిగిన యదార్థ ఘటనల ఆధారంగా రాయబడిన 27వ మైలురాయి నాటకం సమాజానికి సందేశాన్ని పంచనుంది అని ఆయన తెలిపారు. నాటక రంగం వికాసం కోసం దశాబ్దాలుగా కృషి చేస్తున్న రసరంజని నామమాత్రపు టికెట్ ధరతో ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు నాగరాజు పేర్కొన్నారు. టికెట్ కొని నాటకాన్ని ప్రేక్షకులు వీక్షించినప్పుడే నాటక రంగం కళాకారులకు గౌరవం ఇచ్చినట్లు ఉంటుందని ఆయన అన్నారు.

## ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా ఎ. శ్రీనివాస్



కాచిగూడ, జూన్ 24: ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా 1998 బ్యాచ్‌కి చెందిన అనుమల శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. అదిలాబాద్‌లోని డీటీసీలో డిఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను డీజీపీ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈస్ట్ జోన్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. గతంలో నగరంతో పాటు తెలంగాణలోని పలు జిల్లాలో పనిచేసే ఉన్నతాధికారుల మెప్పు పొందాడు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోని 4 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు, యువత భాగస్వాములు కావాలని సూచించారు.

## రాకేశ్‌కు మిస్టర్ ఇండియా 2025 టైటిల్



రవీంద్రభారతి, జూన్ 24 : తెలంగాణకు చెందిన రాకేశ్ ఆర్నె మిస్టర్ ఇండియా 2025 టైటిల్‌ను గెలుచుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నవపేట మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన రాకేశ్, మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో తన విజయం వెనుకున్న ప్రయాణాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ విజయానికి నిరంతర కృషి, శ్రమ, కుటుంబం, మిత్రుల మద్దతు అని తెలిపారు. ఇప్పుడు మిస్టర్ ఎలైట్‌గ్లోబల్ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం తన లక్ష్యమని తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి



మారుతీనగర్‌లో స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 24: అంబర్‌పేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సహకారంతో సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సమస్యలను తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్‌లో భాగంగా మంగళవారం ఉదయం గోల్నాక డివిజన్‌లోని కమలానగర్, గంగానగర్, న్యూగంగానగర్, మారుతీనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. స్థానికులను పేరు పేరునా పలకరిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీలు పొంగిపొర్లడం, మంచినీటి సరఫరాలో సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల కంటే అంబర్‌పేటను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థను ఆధునీకరిస్తామని తెలిపారు. అన్ని డివిజన్ల అభివృద్ధికి సత్వర చర్యలు చేపడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## బంగారు భవిష్యతును రూపొందించుకోవాలని



విద్యార్థులు మత్తు మాయలో పడకుండా బంగారు భవిష్యతును రూపొందించుకోవాలని ఆసిఫ్ నగర్ ఏసీబీ విజయ్ శ్రీ నివాస్ అన్నారు. డ్రగ్స్ మాయలో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని అన్నారు. మంగళవారం ఆసిఫ్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో హిదాయా కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ మత్తులో పడి జీవితాలను చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నిరోధించడానికి విద్యార్థులు పోలీసులకు సహకరించాలని అన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 24

## టీఎన్జీవో ఉపాధ్యక్షురాలుగా బిట్ల సుజాత



సుజాతకు నియామక పత్రం అందజేస్తున్న కురాడి శ్రీనివాస్, కేఆర్ రాజ్‌కుమార్

సుల్తాన్ బజార్, జూన్ 24 : టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఉపాధ్యక్షురాలుగా బిట్ల సుజాత నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం టీఎన్జిఓ హైదరాబాద్ జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శిగా ఉన్న బిట్ల సుజాతకు ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ జిల్లా శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన జిల్లా శాఖ కార్యవర్గ సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడు విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉపాధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఉపా ధ్యక్షురాలుగా నియమితులైన బిట్ల సుజాత మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకం నుంచి సంయుక్త కార్యదర్శి నుంచి ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు విక్రమ్ కుమార్ కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్ లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, గీత, సభ్యులు ముఖిమ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్‌లో ఆమోదించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ తదితరులు

కాచిగూడ, జూన్ 24: కేంద్ర ప్రభుత్వానికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మీద ఉన్న శ్రద్ధ బీసీల 42 శాతం రిజర్వేషన్లపై లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తో కలిసి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని పంపించిన రిజర్వేషన్ల కోసం తక్షణమే పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆమోదించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల తీర్మానం చేసి చేతులు దులుపుకుందని, సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే బీసీ సం ఘాలు, మేధావులు, న్యాయ నిపుణులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావే శం ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై జీవో జారీ చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను బొందపెడతామని హెచ్చరించారు. గుజ్జ కృష్ణ, కోలా జనార్దన్ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నందగోపాల్, బోయ గోపి, ఉదయనేత, జి. వెంకటస్వామి, శివమ్మ, లక్ష్మణ్ గంగపుత్ర పాల్గొన్నారు.

## కేంద్‌దాస్ మఠ్ భూములను కాపాడాలని వినతి



దేవాదాయ శాఖ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, జూన్ 24: గోషామహల్ నియోజకవర్గంలోని కేందాస్ మఠ్‌లో విచారణ చేపట్టి, కోట్లాది రూపాయల విలువ చేసే కేందాస్ మఠ్ భూములను కాపాడాలని గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్ దేవాదాయ శాఖ అధికారులను కోరారు. దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్‌రెడ్డి, ట్విన్‌సిటీస్ ఏసీ శేఖర్ లను మర్యాద పూర్వకంగా కలిసి కేందాస్ మఠ్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మిగిలి ఉన్న మూడున్నర ఎకరాల స్థలాన్ని సైతం స్వాహా చేసేందుకు భూ బకాసురులు యత్నిస్తున్నారని, కేందాస్ మఠ్ స్థలంలో స్థానికుల సౌకర్యార్థం హిందీ స్పీకింగ్ జూనియర్ కాలేజీ నిర్మించాలని, ఇటీవల హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గోషామహల్ నియోజకవర్గం ప్రజల తరపున విన్నవించగా, వెంటనే స్పందించి ఈ విషయాన్ని విచారించి, హిందీ స్పీకింగ్ కళాశాల కోసం చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి సిఫారసు చేసినట్లు ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## భగిచే ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



దూల్ పేటలో పర్యటిస్తున్న నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్, గోషామహల్ ఏసీపీ సుదర్శన్ తదితరులు

అబిడ్స్, జూన్ 24: ఆషాఢ మాసంలో దూల్ పేటలో నిర్వహించే భగిచే (బోనాల) ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ కోరారు. దూల్ పేటలో ఈనెల 29వ తేదీన లోధ్ క్షత్రియ సదర్ పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే భగిచే ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన పరిసర ప్రాంతాలలో పర్యటించి అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోల్కొండ బోనాలు ప్రారంభమైన వెంటనే వచ్చే ఆదివారం ఈ ప్రాంతంలో లోధ్ ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం 29వ తేదీన జరిగే ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్, గోషామహల్ ఏసీపీ సుదర్శన్, మంగళ్‌హాట్ సీఐ మహేశ్‌గౌడ్, లోతు క్షత్రియ సదర్ పంచాయతీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ ఎం. శశికళ కృష్ణ, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, జీహెచ్‌ఎంసీ సర్కిల్–14 ఏఎంఓహెచ్ వెంకటరమణ, వాటర్ వర్క్స్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.


## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



తాళ్లగడ్డలో మొక్కలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్ అమర్ సింగ్ తదితరులు

అబిడ్స్, జూన్ 24 : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్‌అమర్‌సింగ్ పేర్కొన్నారు. తాళ్లగడ్డ హనుమాన్ దేవాలయం వద్ద ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలను నాటి వారిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కేంద్రం 11 సంవత్సరాల పాలనను పురస్కరించుకొని వాడ, వాడలా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ యాదవ్, అనిల్ చారి దేవర వంశీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేశ్‌కు షిరిడీ సాయిబాబా సంస్థాన్ సత్కారం



రాజేశ్ తయారు చేసిన కళాఖండం

తెలుగుయూనివర్సిటీ, జూన్ 24: శిల్పకళా రంగ నిపుణులు డాక్టర్ ఏ రాజేశ్ తన కళా నైపుణ్యంతో అరుదైన కళా ఖండాలను సృష్టిస్తూ ప్రత్యేకతను చాటుకున్నాడు. జవహర్‌లాల్‌నెహ్రూ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ(జెఎన్ఎఫ్ఏయు)లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన రాజేశ్ లైవ్ స్టాచూలను తయారు చేస్తూ ఆధునిక శిల్ప కళాకారులలో ప్రత్యేక స్థానం సంపాధించుకున్నా డు. 16 సంవత్సరాలుగా శిల్పకళా రంగంలో కృషి చేస్తున్న రాజేశ్ ఆధ్యాత్మిక రంగానికి చెందిన శిల్ప కళాఖండాలను తనదైన శైలిలో సృష్టించి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. రాజేశ్ సృష్టించిన కళాఖండాలలో మహాత్మా గాంధీ, శిరిడీ సాయిబాబా తదితర చిత్రాలను ఫైబర్ గ్లాస్, రెసిన్ మిశ్రమంతో తయారుచేసి సమాజానికి అందిస్తున్నారు. ఇటీవల శిరిడీ సాయిబాబా 5 లైవ్ స్టాచూలను తయారుచేసిన శిల్పానికి శిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు ఆమోదం లభించడంతో సాయిబాబా విగ్రహం షిరిడీ ఆలయం ప్రాంగణంలో ప్రతిష్ఠించి ఆయనకు సరైన గౌరవాన్ని ట్రస్టు అందించి సత్కరించింది.

## స్పెషల్ రైల్లో దొంగతనం

కాచిగూడ, జూన్ 24 : మహబూబ్‌నగర్ స్పెషల్ రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. చార్మినార్ ప్రాంతానికి చెందిన జమాలొద్దీన్ కుమారుడు సయ్యద్ ఇసాముద్దీన్(45)రాజ్ కోట్– మహబూబ్ నగర్ స్పెషల్ రైల్లో కాచిగూడకు ఈనెల 17వ తేదీన వచ్చి ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు బ్యాగు చూసేసరికి బ్యాగులో ఉన్న 53 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. మంగళవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో బాధితుడు ఈసాముద్దీన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

## అంబర్ పేటలో విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం.. భారీగా ఆస్తి నష్టం



భవనంలో నుంచి ఎగిసి పడుతున్న మంటలు

గోల్నాక, జూన్ 24: అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ప్రమాదంలో ఓ షాపింగ్ భవనం అగ్నికి ఆహుతికాగా భారీ ఆస్తి నష్టం జరిగింది..ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాచిగూడ కు చెందిన శ్రీరాజ్ షా (33).. బాగ్ అంబర్ పేట బతుకమ్మకుంటలోని ఓ భవనంలో ఎండీఎఫ్ పేరుతో ప్లైవుడ్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గత సోమవారం రాత్రి అతను షాపు మూసివేసి వెళ్లాడు. అదే రోజు అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో భవనంలోని పై అంతస్థులో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అక్కడే నివాసమంటున్న కార్మికులు ఇది గమనించి పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో అదృష్ట వశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం సంభవించనప్పటికీ రూ.10లక్షల వరకు విలువైన ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేశారు . షాట్ సర్కిట్ కారణంగానే అగ్ని ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎం ఫార్మసీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎం ఫార్మసీ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎం ఫార్మసీ(పీసీఐ)(ఆల్ స్పెషలైజేషన్స్) నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు, పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

### హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు(బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పూర్తి చేసి బ్యాక్ లాగ్ సబ్జెక్టులు మిగిలిపోయిన వారికి వన్‌టైమ్ చాన్స్ కల్పించారు. ఈ మేరకు ఓయూ అకాడమిక్ సెనేట్ స్టాండింగ్ కమిటీ అనుమతించిందని, 2000 సంవత్సరం తరువాత ఆ యా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామని అధికారులు తెలిపారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును వచ్చే నెల 14వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతోపాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందన్నా రు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను ఆగస్టు నెలలో నిర్వహించనున్నట్లు తెలిపా రు. పరీక్షా తేదీల వివరాలు త్వరలో ప్రకటిస్తామన్నారు.

### వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేశారు.ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలతోపాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, సీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలు విడుదల చేశామన్నారు.

### డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్ పరీక్షా తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని డిగ్రీ కోర్సుల ఇన్‌స్టంట్ పరీక్షా తేదీలను ఖరారు చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్/ మేకప్ పరీక్షలను వచ్చేనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల వివరాలు వెబ్సైట్‌లో చూసుకోవాలన్నారు.

సమాచార్ SAMACHAR

### పీజీ కోర్సుల పరీక్షల జవాబుపత్రాల నకలుకు దరఖాస్తుల ఆహ్వానం

ఓయూ పరిధిలోని వివిధ పీజీ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్ డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్(ఐఎస్) తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని అధి కారులు చెప్పారు. జవాబుపత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.వెయ్యి చొప్పున చెల్లించి ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కోపేపర్‌కు రూ.10వేలు చొప్పున చెల్లించి వచ్చే నెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, వివరాలు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

### ఎంఎస్సీ మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనెటిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఓయూ పరిధిలోని ఎంఎస్సీ మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనెటిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపా రు. కేంద్ర బయోటెక్నాలజీ విభాగం(డీబీటీ)ప్రాయోజితం చేస్తున్న ఈ కోర్సును ఓయూ పరిధిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ అండ్ హాస్పిటల్ ఫర్ జెనెటిక్ డిసీజెస్ అందిస్తోందని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆఫ్ బయోటెక్నాలజీ(జీఏటీ–బీ) పరీక్షలో అర్హత సాధించిన వా రు ఈకోర్సులో చేరేందుకు అర్హులన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు వచ్చే నెల 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చన్నారు.


## లంగర్‌హౌస్‌లో అధికారుల పర్యటన



లంగర్ హౌస్ చౌరస్తాలో రోడ్ల మరమ్మతుల పనులను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, గోల్కొండ ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చంటిబాబు

మెహిదీపట్నం, జూన్ 24: తెలంగాణ ఆషాఢ మాసం బోనాల ప్రారంభ కార్యక్రమానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని జీహెచ్ఎంసీ సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ అన్నారు. మంగళవారం లంగర్‌హౌస్ చౌరస్తాలో గోల్కొండ జగదాంబ ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కే చంటిబాబు, సభ్యులు సంతోష్ కుమార్ ప్రదీప్ కుమార్, శ్రీకాంత్ యాదగిరిలతో కలిసి డిప్యూటీ కమిషనర్ శశిరేఖ పర్యటించారు. లంగర్‌హౌస్, గోల్కొండ రోడ్డులో మరమ్మతులను డిప్యూటీ కమిషనర్, ఆలయ కమిటీ చైర్మన్‌లు పర్యవేక్షించారు. గురువారం తొలి బోనం ప్రారంభానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు చేపడుతున్నామని డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తెలిపారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయించండి



కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీఈ ఫర్హత్ అలీ, ఏడీలు గణేశ్, నాగిరెడ్డి

మెహిదీపట్నం, జూన్ 24 : ప్రజల విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి తాళ్లగడ్డలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని మంగళవారం దూల్‌పేట్ డీఈ ఫర్హత్‌అలీ కార్వాన్ ఎమ్మె ల్యే కౌసర్ మొయినుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఏడీఈలు గణేశ్, నాగిరెడ్డి పాల్గొన్నారు

**మిలట్రీ క్వార్టర్స్‌ను క్రమబద్ధీకరించండి..**

టోలిచౌకి ఎండీ లైన్స్‌లో ఉన్న నిజాం మిలట్రీ క్వార్టర్స్‌ను క్రమబద్ధీకరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం మిలటరీ ఎస్టేట్ అధికారి దినేశ్‌రెడ్డితో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు.